# కుంకుమపూజ

## రావెళ్ల హనుమంతరావు

శ్రావణమాసం. గ్రీష్మకాలపు బెంపకాకలు ఆషాఢమాసంతో అంతంకాగా వర్షఋతువు ప్రవేశించింది. గ్రీష్మంలో బెజవాడలో ఎండలు ఎంత తీవ్రంగావుంటాయో వర్షఋతువులో వర్షాలుగూడా అంత అధికంగా కురుస్తాయి. నెత్తిమీద నాల్గు మబ్బులు చేరితేచాలు. బొలబొలమంటూ కుండపోతగా వర్షం కురుస్తుంది.

సాయంకాలం. నాల్గుగంటల సమయం. వర్షం విపరీతంగా కురిసింది. గవర్నరుపేట సెంటరులో రోడ్డుమీద అరగజంలోతుగ నీళ్ళు ప్రవహించాయి. పరుగెత్తి అలసిపోయి నిలబడిన పందెపు గుర్రాలకలె మేఘాలు నిల్లబడాయి. వర్షముజోరు తగ్గింది. చిన్న చిన్న చినుకులు పడుతూన్నప్పటికీ ప్రజలు వాటిని లెఖజేయడంలేదు. గొడుగు వేసుకుని కొందరు, నెత్తిమీద బట ముసుగు వేసుకుని కొందరు బజార్లలో నడుస్తున్నారు.

ఉదయం పదిగంటలనుండి సాయంకాలం అయిదుగంటలవరకు ఆఫీసుకాగితాలతో కుస్తీపట్టిన రామారావు పి డబ్ల్యు డి.ఆఫీసునుండి బయటకొచ్చేశాడు. కొన్ని కాగితాల్ని పైఆఫీసరుకు పంపించి మరికొన్ని కాగితాల్ని వచ్చినచోటికే త్రిప్పిపంపించి, మిగిలినవాటికి గుడ్ బై చెప్పి ఇంటికి బయలుదేరాడు. మరుసటిరోజు ఉదయం పదిగంటలకు రామారావు దర్శనానికై అవి ఎదురుచూస్తూంటాయి.


పి. డబ్ల్యు. డి ఆఫీసునుండి సూర్యారావుపేటలో నున్న అద్దెగృహానికి చేరుకోవడానికి దగర మార్గంద్వారా వెళ్ళడం రామారావున కలవాటులేదు. ఆఫీసునుండి బయలుదేరి తిన్నగా గవర్నరుపేట సెంట్రుగా వెళ్ళాలి. అక్కడ కనిపించే స్నేహితులతో కాసేపు పిచ్చా-పాటీ మాట్లాడుకోవాలి ప్రొద్దుటనుండి ఆఫీసు కాగితాలతో పోరాడుతూ సతమతమైన బుర్రకు కాస్త చక్కని సంగీతాన్ని వినిపింపజేయాలి.

రామారావు అలవాటు ప్రకారం ఆఫీసునుండి గవర్నరుపేటకు చేరుకున్నాడు. పని పూర్తి చేసుకొని నెమ్మదిగా ఇంటికి బయలుదేరాడు. బజారులో నున్న వర్షపు నీరు క్రమేపీ తగ్గిపోతోంది.. జనం పలచబడారు. మిలమిల మెరుస్తూన్న విద్యుద్దీపాల కాంతులలో తారురోడ్డు నల్లగా నిగనిగలాడుతోంది.

నెమ్మదిగా నడిచిపోతూన్న రామారావు కన్నులకొక అపూర్వమైన వస్తువు కనిపించింది. రోడ్డుపై నున్న గుంటలో ఏదో వస్తువు తళతళ లాడుతోంది. వీధి లైట్ల వెలుగు వస్తువుపై పడడంవలన అది మరింత ప్రకాశవంతంగా కనిపించుతోంది. రామారావు గుంట దగ్గరకు వెళ్లాడు. నిలబడి వస్తువును జాగ్రత్తగా చూశాడు. తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు అది బంగారపు గొలుసు.

దిగ్భ్రమ చెందుతూ చేతితో పైకి తీసి చూశాడు. నిజం. అది బంగారపు గొలుసు. గొలుసును తుడిచి జేబులో వేశాడు. జేబులోకెళ్ళిన గొలుసు జేబునకు సమీపంలో నున్న హృదయంతో ఏమి చెప్పిందో, ఏమో; హృదయంలో గందరగోళం ప్రారంభమెంది. ఎవ్వరో, అభాగ్యులు, గొలుసు పోగొటుకున్నారు. వర్షం హడావుడిలో, పమిట చెంగును నెత్తిమీదకు వేసుకోవడంలో ఏ మందభాగ్యురాలో బంగారపు గొలుసు పోగొట్టుకొంది. అది తనకు దొరికింది. ఇపుడు దీని నేమిచేయాలి? దొంకిన సొమ్ము దాచుకోవాలా? పోగొట్టుకున్న వారికి ఇచ్చివేయాలా?

నాలుగుపేటల బంగారపుగొలుసు. పదహేను సవరసులుంటుంది. వేయిరూపాయలు ఖరీదు. చేతికి అనాయాసంగా దొరికిన సొమ్మును పోగొట్టుకోవడం దేనికి? ఇదొక



ఇటీవల భరతనాట్య ప్రదర్శన చేసి బహుమతి పొందిన బళ్ళారి, వీరశైవ కాలేజి ఇంటర్ విద్యార్థిని కుమారి నాగరత్న.

రకంఆలోచన, దీనికి భిన్నంగా మరొక ఆలోచన. పరులసొమ్ము మనకు దేనికి? దొరికినా, దొంగతనంజేసినా, అది పరుల సొమ్మేగదా! తన పిత్రార్జితమూ గాదు, కష్టార్జితమూ గాదు.

ఆలోచనలు అతని నడకకు అంతరాయం గల్గించాయి. చెట్టు నీడను చీకట్లో నిలబడి చాలాసేపు ఆలోచించాడు. వస్తువును తీసుకొని ఇంటికి వెళ్లేందుకు మనస్సంగీకరించ లేదు. అయితే! ఇప్పుడా బంగారపు గొలుసు నేమి చేయాలి? తీసుకెళ్ళి తిరిగి తనకు దొరికిన చోటనే దాన్ని పారేస్తే ఏమవుతుంది? తనకు దొరికినట్లుగానే మరొకరికి దొరుకుతుంది. దానివలన ప్రయోజనమేమిటి? ఆ గొలుసును పోగొట్టుకొన్న దెవరో! తిరిగి గొలుసు వారికి చేరేట్లుగాచేస్తేనే బాగుంటుంది.

గొలుసును పోగొట్టుకొన్న దెవరో! తనకు తెలియదు. అయినప్పుడు వాళ్ళకిచ్చేదెలా? పోనీ! పోలీసుస్టేషనులో నప్పజెప్తే ఏమవుతుంది? ఏమో! పోలీసుల్నిమాత్రం నమ్మే దెవరు? పోనీ ఏదైనా పేపరులో ప్రకటించితే ఎలా వుంటుంది? బాగానే వుంటుంది. అవును. ఇదే సరియైన పద్ధతి. ఈ ఆలోచన రావడమే తడవుగా రామారావు వెనక్కి తిరిగాడు తిన్నగా ఒక పత్రికా కార్యాలయానికి వెళ్లాడు.

అప్పటికి బాగా చీకటిపడింది. ఆకాశంలో మళ్లీ మేఘాలు పరుగులు తీస్తున్నాయి. ఇంటర్ వల్ సమయం గావడం వలన సినిమాహాలు వద్ద జనం గుంపులు గుంపులుగా తిరుగుతూన్నారు. గుంపుల మధ్యగా రామారావు పత్రికా కార్యాలయం వద్దకు చేరుకున్నాడు. రాత్రివేళ గావడంవలన ముఖ్యులంతా ఇళ్లకెళ్ళిపోయారు. సంపాదకీయ వర్గంవారు గాని, ప్రకటనల శాఖవారుగాని ఎవ్వరూ లేరు. అందుచేత వేయదలచుకున్న ప్రకటన మరొకరోజు చేయవచ్చునని ఇంటికెళ్లిపోయాడు.

## 2

రామారావు ఇంటికి వెళ్ళేసరికి పిల్లలు నిద్రపోయారు. భర్త ఇంటికి ఆలస్యంగా రావడం, వచ్చినప్పటినుండి పరధ్యానంగా వుండడం, భార్యకు అనుమానమేసింది. అనుమానముతో సుశీల భర్తను ప్రశ్నించింది.

“వంట్లో బాగుండలేదా? పాడుజ్వరాలు. ఏ యింట్లో చూసినా జ్వరాలే. నిన్నటివరకు విపరీతమైన ఎండలు. నేడు ఎడతెరిపి

# ★ కుంకుమపూజ ★

లేకుండా పోవటం. కాలమేమీ బాగుండలేదు. ఏమండీ! మీ ఒంట్లో ఎలావుంది? బాగా లేదా?"

"బాగానే వుంది. ఆరోగ్యంగానే వున్నాను."

రామారావు తాను ఆరోగ్యంగానే వున్నానని చెప్పిన తరువాత సుశీల ఆలోచన మరోవైపుకు పరుగులెత్తింది. ఆమె భర్తనడిగింది:

"ఆఫీసులో కథేమైనా అడం తిరిగిందా? పాడుమేళాం. పైన ఆఫీసర్లు. క్రింద జవాను. ఇరుగు పొరుగు కుర్చీలలో గుమాస్తాలు. అంతా మెత్తగా వున్నవాళ్లని మొత్తేస్తారు. ఎవ్వరిమీద కేసొచ్చినా, అంతా మీమీదకి నెట్టేసారు. ఆఫీసులో ఏమయినా గందరగోళం జరిగిందా?"

"లేదు. అంతా సవ్యంగానే వుంది."

"మరి...ట్రాన్స్‌ఫరు గొడవేమయినా వచ్చిందా? ఆఫీసర్లకు ఏమీ తోచనప్పుడల్లా ఈ పనిమాత్రం చేస్తూంటారు. అటువాళ్లి విటు, ఇటువాళ్లి నటు 'పిల్లి తన కూనల్ని త్రిప్పినటుగా' త్రిప్పుతూంటారు. దీనివల్ల ప్రభుత్వానికి డబ్బు ఖర్చవుతూన్న సంగతిని కూడా వాళ్లాలోచించరు. ఏమండీ! ట్రాన్స్‌ఫర్ ఏమైనా వచ్చిందా?"

"అదేమీ లేదు."

భర్త సమాధానం పూర్తి గావటంతోనే భార్య మరో ప్రశ్న.

ప్రశ్న. ప్రశ్నపైన ప్రశ్న. సుశీల భర్తను ప్రశ్నా పరంపరలతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. స్నానం చేయడం, భోజనం చేయడం, పూర్తి అయ్యేసరికి మొత్తంమీద సుశీల భర్తనుండి అసలువిషయాన్ని గ్రహించేసింది. రామారావు భార్యతో ముక్తసరిగా అన్నాడు.

బంగారంగొలుసు దొరికింది.

నిజమేనా?

అవును...నిజమే.

అయితే ఎక్కడవుంది?

జేబులోవుంది.

ఆమె ధకాధకా నడిచి చొక్కా తగిలించి వున్నచోటు కెళ్లింది. జేబులో చేయిపెటి చూసింది. గొలుసువుంది. గొలుసును పైకితీసి చూసింది. బంగారం గొలుసు. నాలుగువరుసలు. తనకళ్లను తానే నమ్మలేకపోయింది. దిగ్భ్రాంతితో కొంచెంసేపు మ్రాన్పడిపోయింది. తరువాత తనలో తాననుకొంది. "నేనెంతటి అదృష్టవంతురాలను! నాతల్లి కనకదుర్గమ్మకు నాపై ఎంత దయవుంది! ఆమె చలని చూపులు ప్రసరింపబడిన కుటుంబ మీవిధంగానే పైకొస్తుంది." గొలుసును మెడలో వేసుకొని అద్దంలో చూసుకొంది.

ఆడవాళ్ళకు నగలు పెట్టుకోవడం సరదా. చుట్టాలవద్దకు...స్నేహితులదగ్గరకు వెళ్ళేప్పుడు ఇరుగు...పొరుగు వాళ్ళదగ్గర ఎరువుతెచ్చియైనా సరే నగల్ని ఒంటి నిండా పెట్టుకోడానికి ప్రయత్నించుతారు. శరీరంమీద ఎన్ని వరసలు బంగారం నగలు వుంటాయో దానికి నూరురెట్లు హృదయంలో ఉత్సాహముంటుంది. శరీరం మీద నగలు. హృదయంలో ఉత్సాహం. వీటి ప్రతిబింబమే ముఖంలో తేజోవంతంగా కనిపించుతుంది. తమ మెడలోనున్నవి బంగారపు గొలుసులని, తమ చేతులనున్నవి బంగారపు గాజులని వాటిని జూసుకొని వాళ్లు మురిసిపోతారేగాని అవి సమాజం తమకిచ్చిన బానిస సంకెళ్ళని గ్రహించలేరు. వాటిని జూసుకొని అదోకరకమైన అవ్యక్తానందాన్ని అనుభవించుతారు.

ప్రస్తుతం సుశీలకూడా ఇలాంటి ఆనందాన్నే అనుభవించుతోంది. అద్దంలో ప్రతిబింబాన్ని చూసుకొని తన అందానికి తానే మురిసిపోతోంది. సుశీల పడుతూన్న అవస్థను జూసి నవ్వుతూ రామారావు అన్నాడు:

"గొలుసు పెట్టుకున్న ఆనందంలో భోజనమాటే మరచిపోయావు. వెళ్ళి అన్నం తినిరా."

"నా భోజనంపని మీరు రాకపూర్వమే పూర్తయిపోయింది. ఎంతసేపటికీ రాకపోయేసరికి మీరు సినీమాకు వెళ్లివుంటారనుకొని పిల్లలతో పాటు నేనుకూడా తినేశాను."

"మొత్తంమీద ఇప్పుడు నీవుకూడా పిల్లలాగానే వున్నావు." అంటూ ఆమె కళ్లలోకి చిలిపిగా చూస్తూ బుగ్గగిల్లబోయాడు రామారావు. మెడలో గొలుసు చూసుకొని మురిసిపోతూన్న సుశీలకూడా మాటచెప్పక భర్త కళ్లలోకి కొంటెతనంగా చూసింది.

మెడలో గొలుసు చూసుకొని సుశీల ఆనందాన్ని అనుభవించితే ఆమె కళ్ళలో గల శృంగారాన్ని చూసుకొని అతడానందాన్ని అనుభవించాడు. ఇద్దరి హృదయాలు ఆనందడోలికలనుయ్యాలలూగాయి. ఇలాంటి సంతోషసమయంలో రేపు పేపరువాళ్లకు ప్రకటన ఇవ్వాలనే సంగతిని రామారావు బయటపెటలేకపోయాడు. సుశీల ఆనందంతో మైమరచింది. జీవితంలో ఇంతకు ముందెన్నడూ అనుభవించని మధురానుభూతుల్ని అనుభవించింది. సంతోషంతో నిద్రపోయింది. నిద్రలో కలలు...కలలో సంతోషతరంగాలు....

## 3

మరునాటిరోజు ఉదయాన పదిగంటలకు ఆఫీసుకువెళ్తూ రామారావు అడిగాడు.

"గొలుసు ఇస్తావా?"


"ఎందుకు?"

"వాళ్ళకిచ్చేస్తాను."

"ఎవళ్ళకు?"

"పోగొట్టుకొన్న వాళ్ళకు."

"వాళ్ళెవరో! మీకెలా తెలుస్తుంది?"





మీరు ఎట్లా దువ్వుకున్నా

మీరు ప్రక్కపాపట-తీసుకున్నా, నడుమపాపట తీసకున్నా, జారుడు జడ అల్లుకున్నా, చుట్ట చుట్టుకున్నా లేక విందుచంద్రుడు మాదిరిగా గుండ్రంగా ముడివేసుకున్నా—మీరు ఏ విధంగా దువ్వుకున్నా మీకుముఖ్యంగా అవసర మైంది-పుష్కల మైన అందమగు కేశసంపద. కేశవర్ధిని మీకు అందమైన వెంట్రుకలనుసమృద్ధిగా పెంచుము.

అందం అనేది భగవంతుడు ప్రసాదించే వరమే అనుకోండి. అయితే వెంట్రుకల సౌందర్యం మీరు కేశవర్ధినితో స్వయంగా కల్పించుకొని పొందవచ్చును.

మీ పడుచుదనంలోనే మీ కేశవృద్ధికి అందానికి కేశవర్ధినితో పునాదులువేయండి దాని ప్రభావంతో బాగుపడని వెంట్రుకలు వుండవు

# కేశవర్ధిని

అందమైన వెంట్రుకలను పెంచి కాపాడును

## కేశవర్ధిని షాంపూ

మీ వెంట్రుకలను పరిశుభ్రంగాను, సువాసనగాను ఆరోగ్యంగాను ఉంచుచు.

## అంజన్ (కాటుక)

మీ కన్నులు విశిష్టంగాను, ఆకర్షణీయంగాను, కండ్లజబ్బులులేకుండగనుచేయును.

తయారు చేసినవారు

కేశవర్ధిని ప్రాడక్ట్సు, కోయంబత్తూరు-1.

విశాలాంధ్ర ఏజెంట్లు :
మెసర్సు సూర్యకాంత్ అండ్ కంపెనీ, 1141, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు.

GP


# ★ కుంకుమపూజ ★

"గొలుసును పేపరు వాళ్ళకు చూపి ప్రకటన చేయిస్తాను. ఆ ప్రకటన చూసుకొని గొలుసు వాళ్ళెవరో వచ్చి తీసుకెళ్ళుతారు."

రామారావు చెబుతూన్న అమాయకపు సమాధానాలు సుశీలకు కొంచెం కోపాన్ని కలుగజేశాయి. ఆమె తీవ్రస్వరంతో అంది.

"ఏమిటీ పిచ్చిమాటలు! దొరికిన సొమ్మును చేతులారా పోగొట్టుకుంటారా? పత్రికలో ప్రకటనజూసి ఎవ్వరో ఒకరొచ్చి ఈ గొలుసు మాదేనని పట్టుకపోతే మీరేమి చేస్తారు? దొరికిన సొమ్ము దొంగలకిస్తారా?"

"సుశీలా! అది మనకు బజారులో దొరికింది. అయినప్పటికి అది మన సొంత సొమ్ము గాదు. అది పరులసొమ్ము. అది మనఇంట్లో వుంటే, మనకన్ని విధాలా కీడే గలుగుతుంది," అంటూ చెబుతూన్న రామారావు మాటలు విని సుశీల జాలిగా అంది:

"ఇది పరులసొమ్ము గాదు. మనసొమ్ము. గనుకనే మీకు బజారులో దొరికింది. ఎవ్వరో, అదృష్టహీనులు పోగొట్టుకొన్నారు. వాళ్ళసంగతి అలా వుంచేయండి. మీకుముందు ఆ బజారులో ఎందరు నడువలేదు. వారికెందు కగుపించలేదు? మీకే ఎందుకగుపించింది? ఇది మన సొమ్ము. నిజంగా మనసొమ్ము. ఏజన్మలోనో, ఎవ్వరో, మనసొమ్ము నపహరించారు. ఈ జన్మలో మనసొమ్ము తిరిగి మన దగ్గర కొచ్చేసింది."

స్వార్థ చింతనతో, స్వలాభాపేక్షతో వేదాంతం వల్లించుతూన్న సుశీల అవస్థను జూసి నవ్వుకొంటూ రామారావు తన దృఢ నిశ్చయాన్ని తెలియజేశాడు.

"మోసం ఇదంతా పచ్చిమోసం. ఏవాడో పోయినసొమ్ము తిరిగి మనకీ రూపంలో వచ్చేసిందనుకోవడం, మనల్ని మనం మోసగించుకోవడమే. మనసొమ్ము మనకు వచ్చేసిందనుకోవడం కంటే, పరుల సొమ్మును అపహరించడం ద్వారా ఈనాడు మనమే పాపం జేస్తున్నామనుకోవడం ఉత్తమం. ఈ విధంగా తప్పుచేయడం ద్వారా మనం మరోజన్మలో ఇతరుల ఋణం తీర్చుకోవలసి వుంటుందని గుర్తించుకోవడం అవసరం. సుశీలా! ఇది పాపపు సొమ్ము. పరులసొమ్ము. ఇచ్చేయి. ఋణ విముక్తులవుదాం."

రామారావు స్వభావమేమిటో సుశీలకు తెలుసు. పరులసొమ్ము నే విధంగానూ గ్రహించరాదంటాడు. అట్లాగాక ధనార్జనే ప్రధానమనుకుంటే ఈపాటికి లంచాల ద్వారా ఎంతో డబ్బును సంపాదించి వుండేవాడు. తనకష్టార్జితం తనకు దక్కితే చాలునని సంతోషపడే మనిషి రామారావు.

ఈ సంగతి సుశీలకు నిత్యానుభవమే.

ఇప్పుడు రామారావు చివరిభాగంలో కొంచెం కంఠస్వరాన్ని మార్చి గట్టిగా మాట్లాడే సరికి తన పంతం నెగదని నిర్ధారణజేసుకొంది. సుశీల నమ్రతతో అంది:

"గొలుసు మీకు నిన్న దొరికింది. ఇంటికి ఎట్లాగూ తెచ్చారు. ఇవ్వాళ—రేపుకూడా వుంచండి. ఎల్లుండి ఇచ్చేయవచ్చును."

ఈమాటలు సహజంగానూ, సరసంగానూ వున్నాయి. పోనీలే ఒక్కరోజే గదా అని రామారావు సంతృప్తిపడ్డాడు. రేపు...రేపునకు మరొక రేపు. వారంరోజులు గడిచినా సుశీల గొలుసు నివ్వడంలేదు. రామారావు ఆఫీసునకు బయలుదేరే ముందు గొలుసు నడగడం, ఆమె నవ్వుతూ ఏదో ఒక వంకజూపి రేపు ఇస్తానని సమాధానం చెప్పడం. ఈ సమాధానాలతో రామారావు విసిగిపోయాడు. ఒక రోజున రామారావు ఆఫీసున కెళ్ళుతూ గట్టిగా అడిగాడు.

"గొలుసు ఇస్తావా లేదా?"

సుశీల నవ్వుతూనే సమాధానం చెప్పింది. "రేపు శుక్రవారం రోజున చెల్లాయినోములు. ప్రయాణమై రమ్మనమని కబురు పంపించారు.

---

క్రమం లీలను అడిగింది. "నీవు పరీక్షలో భూమి గుండ్రముగా వుండుటకు కారణాలు ఏమిరాశావు?"

"చాలా కారణాలు రాశాను. అమ్మచేసే రొట్టె గుండ్రముగా వుంటుంది; రొట్టెవత్తే పీటగూడా గుండ్రముగా వుంటుంది; పెనము గుండ్రముగా వుంటుంది; అరచెయ్యిగుండ్రముగావుంటుంది; యివన్నీ గుండ్రముగా వుంటాయి కాబట్టి భూమికూడా తప్పకుండా గుండ్రముగా వుంటుంది."

"బలే బాగా రాశావు! కాని నీకువచ్చే మార్కు_గూడ గుండ్రముగా వుంటుందనే సంగతి మర్చిపోయావల్లేవుంది."

ఇసుకపల్లి ప్రసూనాంబ హైద్రాబాద్.

---

వెళ్లివద్దామనుకొంటున్నాను. వెళ్లి వచ్చిన తర్వాత ఇచ్చేద్దాం లెండి"

రామారావు ఒకవిధంగా ఇది కూడా మంచిదనే అనుకున్నాడు. చెల్లాయి నోములకు వెళ్ళడానికని చెప్పి ప్రత్యేకంగా బట్టలు కొనమనడం, వగైరా ఖర్చుల తో బాధించకుండా గొలుసుతో సంతోషించడం మెరుగేనని సంతృప్తిపడ్డాడు.

సుశీల చెల్లాయి నోములకెళ్ళి పది రోజులుండి వచ్చింది. ఆమె వచ్చిన తర్వాత ఆఫీసుకు వెళ్ళేప్పుడు రామారావు గొలుసు సంగతి అడిగితే ఆమె సమాధానం చెప్పింది. "చెల్లాయి గొలుసును చూసి సంతోషపడింది తానుకూడా ఇలాంటి గొలుసు చేయించుకుంటానని చెప్పింది. డబ్బు జాస్తి కొని రెండు రోజులలో ఇక్కడకు వస్తానని చెప్పింది. వచ్చేప్పుడు తెస్తానని గొలుసు వుంచుకొంది."

రెండురోజులు, రెండువారాలు, రెండు మాసాలు గడిచినా మరదలు రాలేదు. గొలుసు తేలేదు. రామారావుకు మనోవేదన అధికమైంది. పగులసొమ్ము, పాపుసొమ్ము. ఇంట్లో వుండిపోయిందనే బాధ ఒకవైపున. భార్య, అర్ధాంగి, ధర్మపత్ని, తనను మోసగించిందనే భావన మరొకవైపున. రామారావు క్రుంగి, కృశించి, నీరసించిపోతూన్నాడు.

చలిజ్వరం, పాడిదగ్గు – ఒకదాని వెనుక మరొకటి రామారావును క్రుంగలాగుతూన్నాయి. ఒకవైపున శరీర రుగ్మత మరొకవైపున మనోవేదన. రామారావు పూర్తిగా బలహీనుడయ్యాడు. బాగా నీరసించిపోయాడు. ఆఫీసు కెళ్ళలేని స్థితి రాగా సెలవు పెట్టాడు.

విజయవాడలో ఉన్న వైద్యశిఖామణులెందరో ఎన్నో మందులు వాడారు. ఫలితం కనుపించలేదు. భూతవైద్యులు వచ్చి తమ నిపుణతను ప్రదర్శించారు అయినా ఫలితం కనుపించలేదు. ఇరుగు-పొరుగు వాళ్లు చెప్పిన దేవుళ్ళ దేవతలందరికీ సుశీల పూజలు చేసింది. ముడుపులు గట్టింది. ఎందులోనూ ఫలితం కనుపించలేదు.

రామారావు బంధువులు, స్నేహితులు అనేకమంది చూడానికి వస్తూన్నారు. తమకు తోచిన సలహాలనిచ్చి – తమకునమ్మకమున్న డాక్టర్లపేరు జెప్పి వెళ్ళుతూన్నారు. సుశీల తల్లి – చెల్లెలు అంతా వచ్చారు. తనను చూసేందుకొచ్చిన సుశీల చెల్లెలు మెడవైపు రామారావు చూశాడు. మెడలో గొలుసు కనిపించుతుందని రామారావు ఆశపడ్డాడు. రామారావు ఆశ నిరాశ అయింది. సుశీల చెల్లెలు మెడలో గొలుసు కనిపించలేదు. రామారావు ఒంటరిగా నున్నప్పుడు మరదల్ని అడిగాడు.

"గొలుసు చేయించుకొవడానికి వచ్చావా?"

"లేదు. నిన్ను చూడ్డానికి వచ్చాను."

"నిజం చెప్పు మీ అక్కాయి దగ్గర నీవు గొలుసు తీసుకోలేదా?"

"లేదు."

ఈ ప్రశ్నలు ఆ అమ్మాయి కాశ్చర్యాన్ని గలిగించాయి. "బావగారికి జబ్బు చేసింది. ప్రమాదంగావుంది," అని తెలిస్తే చూడానికి వచ్చింది. తనను గొలుసు చేయించుకోడానికి వచ్చావా? అని బావగారడిగారు. అంతేకాదు. అక్కాయి దగ్గర గొలుసు తీసుకున్నానంటున్నారు. అంతా అయోమయంగా వుంది. బావగారికి మతి చెడినట్టుగా వుంది. అందుచేతనే ఆలోచనా రహితంగా ఏమేమో మాట్లాడేస్తున్నారు.

ఆ అమ్మాయి తనతో బావగారు మాట్లాడిన సంగతిని అందరికీ చెప్పేసింది. అంతా తలా ఒక నిర్ధారణ చేసుకున్నారు. కొందరు రామారావుకు మతి చెడిపోయిందన్నారు. మరికొందరు సంధిమాటలన్నారు. సుశీల, సుశీల తల్లిగొల్లుమన్నారు. ఇరుగు పొరుగు వాళు పరుగెత్తుకొచ్చారు. రామారావు పరిస్థితి యధాతథంగానే వుంది. కాసేపు కబురు చెప్పుకుని వచ్చినవాళు తిరిగి వెళ్ళుతున్నారు. తలొకరకంగా సలహా చెబుతూన్నారు. ఒకామె చెప్పింది. "ఈరోజు శుక్రవారం కనకదుర్గాదేవి ఆలయానికి వెళ్ళి కుంకుమపూజ చేయించు మంచిది."

## 4


బెజవాడలో కృష్ణానదికి సమీపంలో కొండమీద ఎత్తు ప్రదేశంలో వుంది కనకదుర్గాలయం. ప్రజలు దీన్నిగురించి విచిత్ర కథ చెబుతారు:

కనకదుర్గాదేవి. రత్నగర్భుడైన సముద్రుని దగ్గర ముక్కుపుడక తీసుకొన్నది. దాన్ని తిరిగి ఇచ్చేయలేదు. సముద్రుడు గట్టిగా అడిగేసరికి కనకదుర్గాదేవి పరుగెత్తుకొచ్చి కొండెక్కి కూర్చుంది. సముద్రుడు ఇంత ఎవరకు రాలేడని ఆమెకు ధైర్యం. ఎప్పుడో ఒకప్పుడు సముద్రుడు అంత ఎత్తువా పొంగుతాడని, ఆ విజృంభణలో తన ముక్కుపుడకను లాక్కుపోతాడని, అప్పుడు పరిసర గ్రామాలన్నీ మునిగిపోతాయని, ప్రజలు చెప్పుకొంటుంటారు.

జలప్రళయం రాకుండా పోవడానికై సముద్రునికి ముక్కుపుడక ఇచ్చేయుమని చెప్పడానికో లేక తమకున్న బాధల్ని తొలగించుమని ప్రార్థించడానికో ఎందుకైనాగాని ప్రతిరోజు ప్రజలు వేల సంఖ్యలో దురాలయాని కెళ్ళుతుంటారు.

ప్రతిరోజూ వెళ్లేదానికంటె శుక్రవారం రోజున మరింత అధికంగా వెళ్లుతారు. ఆ రోజున కనకదుర్గాలయం పైనున్న లైట్లన్నింటినీ వెలిగించుతారు. ఈ వెలుతురులో కనకదుర్గ విగ్రహం దేదీప్యమానంగా కనిపించుతుంది. భక్తులకు కనకదుర్గాదేవి సాక్షాత్ కనిపించినట్టుగానే వుంటుంది. ఆమె తాము చేసిన పూజలు- చెల్లించుకొన్న ముడుపులను ప్రత్యక్షంగా కన్నులారా చూసినటు, చూసి సంతృప్తిపడి తమను మనసారా ఆశీర్వదించినట్లు భావించుకొంటారు. అవిధంగా తృప్తిపడి సంతోష హృదయాలతో ఇళ్లకి వెళ్లిపోతారు.

ఈ రోజు శుక్రవారం. సుశీల, చెల్లెలు, తల్లీ కనకదురాలయానికి వచ్చారు. ఆ వెలుతురులో కొండపైకెక్కి అక్కడనుండి పట్టణం వైపు చూస్తే పూరిళ్లు – పెంకుటిళ్లు – డాబాలు– మేడలు– బజార్లన్నీ చిన్నపిల్లలు పలకలమీద గీసిన పిచ్చిగీతలువలె కనిపించు



# ★ కుంకుమపూజ ★

కొన్నాయి.

సుశీల దేవస్థానంవారికి డబ్బులు చెల్లించు తుని కుంకుమపూజ టికెట్టు కొనుక్కుంది. పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, అగరు వత్తులన్నీ కొన్నది. అన్నీ కొనుక్కుని అమ్మవారి దగ్గర కెళ్లి వినయపూర్వకంగా ప్రార్థించింది:

"తల్లీ! కనకదుర్గా! నన్ను రక్షించు. నీకీ రోజున కుంకుమపూజ చేయించుతున్నాను. దీన్ని స్వీకరించి నా పసుపు, కుంకుమను నిలుపు. నా భర్తకు ఆరోగ్యాన్ని ప్రసాదించు. నీ మేలు మరువను. తల్లీ! నా భర్త ఆరోగ్యం బాగుపడితే, నా పసుపు, కుంకుమ నిలిస్తే, నీకీసారి సహస్రనామ పూజ చేయించుతాను. మహాభిషేకం చేయించుతాను."

అంటూ వేడుకొన్న సుశీల మాటల్ని కనకదుర్గాదేవి విన్నదో, లేదో, గాని అక్కడనున్న అర్చకస్వామిమాత్రం ఆమెను ఆశీర్వదించుతూ జయగంటను మ్రోగించాడు. సుశీల ప్రసాదాన్ని తీసుకొంది. అర్చకుని పళ్లెంలో నున్న కుంకుమదీసుకొని నొసట పెట్టుకొంది. కనకదుర్గ విగ్రహంవైపు నిష్ఠగా చూస్తూ నొసటధరించిన తిలకం ఫలితము నిచ్చి తీరుతుందని సంతోషపడింది.


పూజపని పూర్తిజేసుకొని, ఆచార్యోత్తముని ఆశీర్వాదముపొంది. కనకదుర్గవద్ద సెలవు దీసుకొని సుశీలప్రక్కకు రెండడుగులు వేసింది. ఆమె వెనుకనే వచ్చిన మరొకామె కనకదుర్గతో చెప్పుకొంటూన్న మాటలీ విధంగా వినిపించాయి.

"తల్లీ! నా ఏకైక పుత్రిక పదునెన్మిది వత్సరాల ప్రాయంలోనున్న పడుచుపిల్ల. తీరని మనోవ్యథకు గురియై బాధపడుతోంది. మనోవేదనకు శరీరదుగ్ధత సాయపడడంతో రోజురోజూ క్షీణించిపోతుంది వివాహంకేన్ని రెండు సంవత్సరాలుగూడా పూర్తిగా లేదు. ఇదే నాటి ఖర్మఫలమై ఇప్పుడీవిధంగా బాధించుతోంది. పెండ్లికి అత్తవారు చేయించారు, పదహారు నవరసలుగల బంగారం గొలుసు. బజారుకెళ్లి పోగొట్టుకొంది. అప్పటినుండి మనోవేదనతో క్రుంగి, నీరసించిపోతోంది. దేవీ! నా కూతురకారోగ్యం కలుగజేయి. అంత ఖరీదుగల గొలుసు నీకు చేయించిఇస్తాను. సర్వకాల సర్వావస్థల యందు నిన్ను నమ్ముకున్న భక్తురాలను. నా కూతురు గొలుసునెవరపహరించారో! ఎవరు దాన్ని పెట్టుకుని కులుకుతూన్నారో! వాళ్ళను సర్వనాశనంచేయి. ఆ కులుకులాడి మెడలో మంగళసూత్రం లేకుండాచేయి, నొసటను కుంకుమ లేకుండాచేయి."

కర్ణకఠోరమైన వాక్యాలువిని సుశీల ఆపాదమస్తకం కంపించిపోయింది. వెళ్ళి ముసలమ్మపాదాలపైబడి వలవలా ఏడ్చింది. కన్నీటిధారలతో ఆమె పాదాలను కడిగింది. తలవనితలంపుగా జరిగిన సంఘటన ముసలామె నాశ్చర్యపరచింది. ఆమె సుశీలతల నిమురుతూ అడిగింది. "నీవెవరవు? తల్లీ!"

"నీవెవరిని నిందించుతున్నావో, ఎవ్వరి మెడలో మంగళసూత్రంలేకుండా చేయమని కనకదుర్గను ప్రార్థించావో, ఆ నిర్భాగ్యురాలను పాపిని నేనే. నా తప్పును మన్నించు.

(16-వ పేజీచూడండి)



## స్త్రీ—శక్తి

ఆయన నోరు తెరచినపుడల్లా విజ్ఞాన వాహినులు వెల్లివిరిసినట్టుండేది. భూమిమీదపడిన ప్రతిమనిషికీ స్వేచ్ఛ ఉంటుంది. అది దైవమిచ్చిన స్వేచ్ఛ. దైవమిచ్చిన ఆ ప్రాణజ్యోతి వెల్లుతున్నంతవరకు దాని స్వేచ్ఛను దానిని అనుభవింపనీయాలి. అరికట్టడం ఆత్మహత్యకన్నా ఘోరమైన నేరం" యిలా ఉండేది ఆయనవాదం. ఎవరయినా 'శశి వివాహం' అంటే 'మనిషికీ, మనిషికీ దేవుడు చేయవలసిన వివాహం, మనమెవ్వరా చేయడానికి' అని ఉరిమేవాడు. "అది స్వేచ్ఛగా వివాహం చేసుకుంటుంది. అప్పుడే మనం చేస్తాము." అనేవాడు. శశి తల్లిగారు నిజంగా ధరిత్రీదేవి. భర్త వేదాంతమూ, పిల్లలమనోనిశ్చయమూ చూసి ఆ గరళకంఠుని ప్రార్థించేది ఏదయినా దారిచూపమని....

శశి టీ తాగడం పూర్తి చేసింది. తెరచిన గది తలుపుల్లోంచి చలిగాలి మరోసారి వీచింది. శశి నెమ్మదిగా లేచి గది తలుపులు వేసి, వచ్చి, మంచంమీద వాలింది. తెల్లవారితే పేపర్లకట్ట దిద్ది యివ్వాలి ... లేకపోతే!. ఆ హెడ్ మిస్ట్రెస్ పెద్దపులి మొహం అప్పుడే సాక్షాత్కరించింది.. ఇది స్వేచ్ఛా? బానిసత్వమా? ఎవరికోసం తన యీ కొరగాని శ్రమంతా?...

శశి పేపర్లు దిద్దటం పూర్తి చేసేటప్పటికి సరిగా నాలుగు గంటలు కొట్టింది గడియారం. ఎంతోభారం వదిలించుకున్నట్లుగా ఒక నిట్టూర్పు విడిచింది....

'మేడమ్‌గారు. యివాళ పెందరాళే లేచారే' అంటూ యింటివారి పెద్దమ్మాయి సావిత్రి పలుకరించింది నవ్వుతూ! ఇంతలో 'అమ్మా' అని చిన్నవాడు పిలవడంతో లోపలికి వెళ్లిపోయింది.

... శశి, సావిత్రి ఒక యీడువారే. అయినా తన కెంతో పెదదానిలాగ చూస్తుంది సావిత్రి. భర్త ఎక్కడో యింజనీరుట, ఎప్పుడు చూసినా ఆ 'యింజనీరు' కబురూ... యిల్లూ ...పిల్లల గొడవలే ... ఇదంతా ఏదో సాధారణ స్త్రీల మనస్తత్వమని శశి అనుకొని, తన ఉన్నత సంస్కృతిని తలచికొని గర్వపడేది. రానురాను తాననుకొన్నట్లు సావిత్రిలో దైన్యమూ లేదూ ...బానిసత్వమూ లేదు. పయిగా ఒక మహాసామ్రాజ్యభారం కొంతకాలం మంత్రులమీద వదలి, విశ్రాంతికోసం వచ్చిన ఒక మహారాణీలా తిరుగుతూ ఉండేది, శశి యీ ఆలోచనలకి అంతరాయంగా ఏవో కిలకిలలు వినబడ్డాయి......

శశి లేచి పేస్టు, బ్రష్ తీసుకొని నూతి వద్దకు వెళ్ళింది. ఇంకాపూర్తి తెల్లవారలేదు. పనివాడు నీళ్ళుకాగబెడుతూ మంట లెగదోస్తున్నాడు. దానీది ముగ్గులు పెడుతోంది.. ఇంటిలో పెద్దవాళ్ళప్పుడే స్నానాలు ముగిస్తున్నారు...సావిత్రి కాబోలు...పిల్లలను లెమ్మని కోప్పడుతోంది లోపల...పూజామందిరంలోంచి గంటశబ్దం, బామ్మగారి మంత్రపఠనం ఉచ్చస్వరంలో వినబడుతుంటే...చలిగాలి అయినా, ఆహ్లాదకరమయిన ఆ ప్రశాంత దశలో శశికి ఆ వాతావరణం ఒకవిచిత్రలోకంలా స్ఫురించింది.

శశి తొందరగా మొహం కడుక్కోడం ముగించి తనగదిలోకి వచ్చేసింది. తిరిగీ స్టౌ వెలిగించే యత్నంలోఉండగా చిన్నమ్మాయి వచ్చి 'మా అమ్మ రమ్మంటోంది' అంటూ లాక్కెళ్ళింది ముద్దుగా.

'రా...అమ్మా...రా...యివాళ మా సావిత్రి పుట్టినరోజు...నీ కాఫీ...భోజనాలన్నీ యివాళ మా యింట్లోనే...అంది ఇంటియజమానురాలు నవ్వుతూ.

శశికి హఠాత్తుగా జ్ఞాపకమొచ్చింది. తన పుట్టినరోజుకూడ యీనాడే. తనే యింట్లో ఉంటే యీనాడు తల్లీ దండ్రీ ఎంత హడావిడిచేసి ఉండేవారు...క్రిందటి పుట్టినరోజు ప్రభాకరం యిచ్చిన నీలపురాయి ఉంగరం ఒకసారి చూసుకొంది...భోజనాలవగానే ఆనాడు సెలవుపెట్టింది శశి బడికి. మధ్యాహ్నం...సావిత్రి ఆంవరి ఫోటోలు చూపిస్తుంటే శశికి ఆమెలో క్రొత్తవింత అందాలు గోచరించాయి. శశి దీక్షగా ఫామిలీగ్రూప్ ఫోటో చూస్తోంది...

'ఇందులో ఎవరు ఎవరికి బానిసలు?... ఎవరు ఎవరికి యజమానులు? భార్యగా, కూతురిగా, చెల్లెలిగా ఎవరిబాధ్యతలు వారు నిర్వర్తించడం బానిసత్వమా?...ప్రపంచంలో చరిస్తూ కుటుంబం కోసం శ్రమించడం బానిసత్వమా? కాదు....కాదు ...అసలు ఒకరినొకరు ప్రేమించుకోగలిగే శక్తికావాలి. ఆ ప్రేమైక జగతులో...ప్రేమానుబంధాలు అందరినీ కలిపి కడుతుంటే...ఎవరు ఎవరికి బానిసలు?...ఒకరికొకరు ఆనందనిలయాలు. ఈ సత్యం శశిమనసులో వెలిగింది...ఇన్నాళ్లు తనఆలోచనలలో అంతుదేలని దేనికో ఒక స్పష్టమయిన జవాబు దొరికినట్లయింది... గంటలతరబడి తికమకలు పెట్టిన లెక్కకి హఠాత్తుగా జవాబువచ్చిన విద్యార్థినిలా ఒకసారి హాయిగా నవ్వుకుంది.

మరునాడుదయమే సెలవుకిరమ్మని ప్రభాకరానికి 'టెలిగ్రాం' పంపి, తన ఉద్యోగానికి రాజీనామా అందజేసింది శశి. తనజీవితానికే పాఠకాలగామారిన సావిత్రి జీవితాన్ని తలచుకొంటూ...వారిని వదలలేక వదలుతూ...రైలెక్కింది...

★

## కుంకుమ పూజ

(14-వ పేజీ తరువాయి)

నన్ను రక్షించు."

"నీవు చెబుతూన్నది నిజమా?"

"అవును. నిజం. ముమ్మాటికీ నిజం. ఆ గొలుసు నాదగ్గరే వుంది. గొలుసు ఇచ్చేస్తాను. ఆశీర్వదించు."

నలుగురూ క్రిందకు దిగివచ్చారు. గుర్రపు బండెక్కి సూర్యారావు పేటకు బయలుదేరారు. బండి వేగంగా పరుగెడుతోంది. వాళ్ళ తలల్లో ఆలోచనలు అంతకంటే వేగంగా పరుగుదీస్తున్నాయి. కాశేశ్వరరావు మార్కెట్టు, క్రొత్తవంతెన, గవర్నరుపేట సెంటరు అన్నింటినీదాటి బండి సూర్యారావుపేటకొచ్చింది. ఇంటికిరాగానే అంతా ఇంట్లోకెళ్ళారు. సుశీల జరిగిన సంగతిని రామారావుకు చెప్పింది. రామారావు చూస్తూండగానే గొలుసు తెచ్చి ముసలామె చేతికిచ్చింది. ఆమె హృదయపూర్వకంగా దంపతుల నాశీర్వదించి వెళ్ళిపోయింది. ఆ సమయంనుండి రామారావులో నూతన తేజస్సురావడం ప్రారంభించింది. రెండు వారాలకే ఆఫీసుకెళ్ళి పని ప్రారంభించాడు.

★


మిక్కిలి ఆదాయకరం!

కుటుంబం మొత్తానికి ఒకే ఒక టాల్కం పౌడర్




ప్రొటెక్స్

సర్వోపయోగమైన టాయిలెట్ పౌడర్

అందమైన పఫ్ ఇయ్యంత్ పెట్టెలో దొరకును!